SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 29 మార్చి 2023

చిందేపల్లి రోడ్డు సమస్యను తక్షణం పరిష్కరించాలి

★ ఆర్ అండ్ బి రోడ్డు రికార్డుల నుంచి ఎలా మాయమైంది?

ప్రభుత్వ వ్యవస్థలను అచేతనంగా మార్చేస్తే జరిగే అనర్థాలు ఏమిటో తెలియాలంటే చిందేపల్లి గ్రామంలో రహదారి సమస్యే ఉదాహరణ అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. గ్రామస్తుల రోడ్డును ఓ కార్పొరేట్ కంపెనీ మూసి వేసి ప్రజలకు ప్రవేశం లేదని హుకుం జారీ చేస్తే జిల్లా యంత్రాంగం చేష్టలుడిగి చూస్తోంది. అదేమిటంటే ఆ రోడ్డు రెవెన్యూ రికార్డులలో లేదని చేతులు దులుపుకుంటున్నారు. ఆర్. అండ్ బి. పరిధిలోకి వెళ్ళిన రోడ్డు రికార్డుల నుంచి ఎలా మాయమైంది? ఈ రోడ్డు మూయవద్దన్న జనసేన నాయకులు, గ్రామస్తులపై పోలీస్ కేసులు పెడుతున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలంలోని చిందేపల్లి గ్రామస్తులు బాహ్య ప్రపంచంలోకి వెళ్ళడానికి ఉపయోగపడే ఈ రహదారి మూసివేయడంవల్ల గ్రామస్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరడంతో జనసేన శ్రీకాళహస్తి ఇంచార్జి శ్రీమతి వినుత కోటతోపాటు ఇతర నాయకులు వారికి అండగా నిలబడ్డారు. అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. న్యాయం జరగకపోవడంతో ఆందోళనకు దిగారు. న్యాయం చేయమని కోరినందుకు వారిని అరెస్ట్ చేయడంతోపాటు మొరటుగా ప్రవర్తించారు. చివరికి శాంతియుతంగా గ్రామస్తులతో కలసి నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షలో ఉన్నవారి ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. అందువల్ల ఉన్నతాధికారులు తక్షణం జోక్యం చేసుకుని తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. ఈ ఆందోళన మరింత తీవ్రం కాకుండా చూడవలసిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉంది. పోలీసులు పెట్టిన కేసులను తక్షణం ఎత్తివేయాలి. దీక్ష చేస్తున్న వారందరికీ పార్టీ తరపున సంఘీభావం తెలుపుతున్నామని శ్రీ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి వినుత కోటా ఆరోగ్య పరిస్థితి విషమం

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, వినుతకి, గ్రామస్థులకు జరగరానిది ఏమైనా జరిగితే జిల్లా కలెక్టర్, ఎస్పీ పూర్తి బాధ్యత. నిరాహార దీక్ష 24 గంటలు గడుస్తున్నా నిమ్మకి నీరెత్తినట్టు వ్యవహరించడం బాధ్యతారాహిత్యం. సోమవారం నుండి చిందేపల్లి గ్రామస్థుల కోసం ఆమరణ నిరహార దీక్ష చేస్తున్న జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి వినుత కోటాకి, భర్త కోటా చంద్రబాబుకి మరీకొంత మంది గ్రామస్థుల ఆరోగ్య పరిస్థితి క్షీణించినట్టు మెడికల్ సిబ్బంది సమాచారం. బి.పి, షుగర్ లెవెల్స్ బాగా తగ్గిపోవడం జరిగింది.

శ్రీమతి వినుత కోటాకు జనసేన నాయకుల సంఘీభావం

శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీమతి వినుత కోటా చిందేపల్లి గ్రామస్థులతో కలిసి చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ యుగంధర్ పొన్న, చిత్తూరు జిల్లా జనసేన పార్టీ నాయకులు కృష్ణయ్య, ఆనంద్ మరియు నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ సంఘీభావం తెలియజేయడం జరిగింది.

"జనం కోసం పవన్ –పవన్ కోసం మనం" మూడవ రోజు



శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్, జనం కోసం పవన్ – పవన్ కోసం మనం మూడవరోజు ప్రచారంలో భాగంగా కాకినాడ రూరల్ 3 వ డివిజన్ చోడిశెట్టి సతీష్, వనమాడి మహేష్ ఆధ్వర్యంలో సంతనపురి కాలనీ, శెట్టిబలిజ పేట, ఎస్సి పేట గొడరిగుంటలలో ఇంటింటా ప్రచారం నిర్వహించి స్థానికుల సమస్యలు జనసేన పార్టీ పిఏసి సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ తెలుసుకోవడం జరిగింది. దోమల బెడద ఎక్కువగా ఉందని, అర్హులకు పెంక్షన్ ఇవ్వడం లేదని, డ్రైనేజీ వ్యవస్థ బాగోలేదని, మహిళలు రేషన్ తీసుకోవడం చాలా కష్టంగా ఉంది రేషన్ తీసుకోవాలి అంటే ఒక పూట పని మానుకోవలసిన పరిస్థితి, కమ్యూనిటీ హాల్ ని సచివాలయంగా మార్చి వేశారని, పార్క్ ఉపయోగకరంగా లేదని, నాటుసారా అధికంగా అమ్ముతున్నారని, మహిళలు బయటకు రావడం కష్టంగా ఉందని స్థానికులు నానాజీగారికి తెలిపారు. మీరందరు ఆశీర్వదించి పవన్ కళ్యాణ్ ప్రజాప్రభుత్వంవచ్చేలా చూడండి, మీ కష్టాలు త్వరలో తీరుతాయని, స్మార్ట్ సిటీ నిధులు ఏమి చేస్తున్నారో, ఎవరి జేబుల్లోకి వెళుతున్నాయో తెలియడం లేదని, త్వరలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 29 మార్చి 2023



మహిళా సాధికారత కోసం జనసేన పార్టీ ఎప్పుడూ ముందుంటుంది – లోకం మాధవి

శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల, పూసపాటిరేగ మండలం, పేరాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న మహిళల దగ్గరికి వెళ్లి వారితో మాట్లాడిన లోకం మాధవి, మాధవి మాట్లాడుతూ మిగతా పార్టీలలా జనసేన పార్టీ హామీలు ఇచ్చి పబ్బం గడిపే పార్టీ కాదు అని ఇచ్చిన హామీని ఖచ్చితంగా అమలుచేసి తీరుతుంది అని, ఈరోజు ప్రజలు అంటే ఎంతో గౌరవం మరియు నిబద్ధత కలిగి ఉన్న ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ ఒక్కరే అని, వచ్చే ఎన్నికల్లో జనసేన ప్రభుత్వ స్థాపకి కృషి చేయాలని అక్కడ ఉన్న ప్రజలను లోకం మాధవి కోరారు. అలాగే జనసేన మేనిఫెస్టోలో మహిళల కోసం వారి అభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలని వారికి తెలిపారు. వారి ఊరి సమస్యలు అడుగుతుండగా అక్కడ ఉన్న మహిళ తను వితంతువు అయినా ఇప్పటికి తనకి పెన్షన్ రాలేదని ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగినా ఉపయోగం లేకుండా పోయిందని వాపోయారు. సమస్య విన్న మాధవి ఆమె తరపున పోరాటం చేస్తామని భరోసా కల్పించారు. రాజకీయాలలోకి రావటానికి ప్రధాన కారణం పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు మరియు ప్రజలకి ఈ ప్రాంతానికి మంచి చేయాలి అన్న తపనేనని ఈసారి వచ్చే ఎన్నికల్లో జనసేనకి మద్దతు తెలియజేయాలని కోరారు.

దళిత వాడల్లో జనచైతన్యం గ్రామం రాయవరం ప్రాంతం ఎస్సి కాలని

శతఘ్ని న్యూస్: పిఠాపురం చైతన్య వంతమైన దళిత యువకులను జనసేన పార్టీ వైపుగా నడపడమే లక్ష్యంగా పిఠాపురం రూరల్ జనసేన నాయకుడు మరియు దళిత నాయకులు అయిన వాకపల్లి సూర్య ప్రకాశ్ పిఠాపురం రూరల్ మండల వ్యాప్తంగా మొదలు పెట్టిన దళిత వాడల్లో జనచైతన్యం అనే కార్యక్రమం మంగళవారం రాయవరం గ్రామం ఎస్సి కాలనీకి చేరుకుంది. నియోజకవర్గ నాయకులు వూట ఆదివిష్ణు (నానినాబు) సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మరియు గొల్లప్రోలు మండల బిసి నాయకులు మొగిలి అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా వాకపల్లి సూర్యప్రకాశ్ స్థానిక జనసైనికులు వెంకటేష్, దొరబాబు, దుర్గాప్రసాద్ ల సూచన మేరకు ఆసరా లేని స్థానిక దళిత వృద్ధురాలు అయిన చిట్టమ్మకు రైస్ బ్యాగ్ తో కూడిన నెలవారీ నిత్యావసరాలను డొనేట్ చేసిన తదనంతరం పవన్ కళ్యాణ్ వీరాభిమానులు అయిన స్థానిక దళిత యువకులతో సమావేశమయ్యారు. యువతకు జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ సమసమానత్వంతో కూడిన రాజకీయ విలువలు గౌరవం ఒక్క జనసేన పార్టీ మాత్రమే మనకు అందిస్తుంది అని మనం చేయి చేయి కలిపితే రాజ్యాధికారం సాధ్యమౌతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

ముంగండ జనసైనికులకు అండగా నిలిచిన ఎన్నారై జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: పి.గన్నవరం, ఇటీవల జరిగిన జనసేన పార్టీ 10 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మచిలీపట్నంలో జరిగిన సభకు వెళ్లి తిరిగి వస్తూ గన్నవరం నియోజకవర్గం, ముంగండ గ్రామ జనసైనికులుకు ప్రమాదం జరిగిన విషయం తెలిసిన ఎన్నారై టీం. గాయపడిన జనసైనికులకు జనసేన నాయకులు పెనుమాల జాన్ బాబు, మోగళ్ళ చంద్రశేఖర్ 10 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నారై జనసేన నాయకులు పెనుమాల జాన్ బాబు, జనసేన నాయకులు గన్నవరం మండల ప్రెసిడెంట్ జేడీ, అమలాపురం రూరల్ మండల జనసేన నాయకులు లింగోలు పండు, డిఎస్ఎన్ కుమార్, తోట శ్రీనివాస్, కొమ్మూరి మల్లిబాబు మరియు గన్నవరం నియోజకవర్గ ముంగండ గ్రామ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

చేగుంటపల్లి, సింగన్నపల్లి గ్రామాలలో చిర్రి బాలరాజు పర్యటన

శతఘ్ని న్యూస్: పోలవరం నియోజకవర్గం, గత వారం రోజుల నుండి మండలానికి రెండురోజుల చొప్పున పర్యటిస్తున్న ఇంచార్జ్ చిర్రి బాలరాజు మంగళవారం పోలవరం మండలం చేగుంటపల్లి, సింగన్నపల్లి గ్రామాలలో మండల అధ్యక్షులు చిన్ని ఆధ్వర్యంలో జనంలో జనసేన కార్యక్రమం ఘనంగా ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమంలో చిర్రి బాలరాజు గడప గడపకు తిరుగుతూ ప్రజాసమస్యలను తెలుసుకుటున్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు కూడా వైసీపీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు వల్ల మోసపోయామని, మాకు ఇల్లు ఇస్తామన్నారని, 20% ఇల్లు మాత్రమే ఇచ్చారని, ఇచ్చిన వాటిలో క్వాలిటీలేని మెటీరియల్స్ వాడారని, మళ్ళీ మా సొంత డబ్బుతో బాగుచేయించుకున్నామని, కానీ ఇప్పటి వరకు వాటి ఉసే తియ్యలేదు అని అన్నారు. కొందరు ముసలి వారికి ఇప్పటి వరకు పెన్షన్ ఇంకా రావడంలేదన్నారు. అధికారులకు చెప్తే వారు పట్టించుకోవడం లేదని వారి బాధను వ్యక్తం చేసారు. ఈ 2024 ఎలక్షన్స్ లో వారికి ఖచ్చితంగా బుద్ధి చెప్తామన్నారు. ఈ సందర్భంగా చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తామని, అధికారులతో మాట్లాడతామని హామీ ఇచ్చారు.

పరుగు పందాలకు తృతీయ బహుమతి అందజేసిన కుంచా అంజిబాబు

శతఘ్ని న్యూస్: మాడుగుల నియోజకవర్గం, కె. కోటపాడు మండలంలో చౌడువాడ గ్రామంలో మంగళవరం జరిగినటువంటి శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి వార్షిక ఉత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ఎడ్ల పరుగుల పందాలకు తృతీయ బహుమతిగా రూపాయలు 6000/– కె.కోటపాడు మండల జనసేన నాయకులు కుంచా అంజిబాబు ఆర్థిక సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌడువాడ గ్రామ సర్పంచ్ మరియు చౌడువాడ జనసైనికులు అలాగే ఈ ఆలయ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 29 మార్చి 2023

జనసైనికుని షాపు ప్రారంభోత్సవంలో పాల్గొన్న డా.విశ్వక్షేణ్

శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మండలం, మంగళవారం కొత్తకోట పంచాయతీ జనసైనికుడు టిఫిన్ షాపు పెట్టడం జరిగింది. ముఖ్య అతిథిగా ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకులు, రాష్ట్ర కార్యనిర్వహణ వైస్ ప్రెసిడెంట్ డా.విశ్వక్షేణ్ ని ఆహ్వానించి రిబ్బన్ కటింగ్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామ సమస్యలు ఆ గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలను మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరించుకుందామని మాట ఇచ్చారు. ఒక్కసారి జనసేన వైపు చూడండి పవన్ కళ్యాణ్ కి ఒక్క అవకాశం ఇవ్వండని ప్రజలను అడగటం జరిగింది. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అలాగే జనసైనికులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ కరపత్రాల పంపిణీ చేసిన మలిశెట్టి వెంకటరమణ

శతఘ్ని న్యూస్: రాజంపేట నియోజవర్గం సుండుపల్లి మండలంలో పలు గ్రామాలలో రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఇంటింటికి తిరిగి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా జనసేన పార్టీ కరపత్రాలను అందజేయడం జరిగింది. అక్కడ ఉండే గ్రామ ప్రజలు వైసిపి పరిపాలనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండలం అధ్యక్షులు ఓబులేసు, జనసేన పార్టీ చేనేత వికాసరాష్ట్ర కార్యదర్శి రాటాల రామయ్య, కడప జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కత్తి సుబ్బరాయుడు, జనసేన నాయకులు భాస్కర పంతులు, వీరయ్య ఆచారి, మల్లెం నరసింహులు, తాళ్లపాకశంకరయ్య, హేమంత్, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగినది.

దళిత వాడల్లో జనచైతన్యం

శతఘ్ని న్యూస్: పిఠాపురం రూరల్ మండలం, నియోజకవర్గానికి దశ దిశ నిర్దేశించే సామాజిక వర్గాల సమూహం. అటువంటి రూరల్ 20 దళిత వాడలు కలిగిఉన్న వాళ్ళని ఓట్లకోసం మాత్రమే ప్రాధాన్యమిచ్చే రాజకీయ పార్టీల చదరంగంలో పావులుగా మారుతున్నాయి. చైతన్యవంతులైన యువకులు మెండుగా ఉన్న వారికి బరోసా ఇచ్చే నాయత్వం కొరవడటం ప్రధాన సమస్య. ఇటువంటి పరిస్థితుల్లో ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన జనసేన జెండానే కవచంగా ధరించి రూరల్ మండలంలో ఉన్న 20 దళిత వాడల్లో తన తోటి దళిత సోదరులకు అండగా నేను ఉంటానని ముందుకు వచ్చిన పిఠాపురం నియోజకవర్గ దళిత నాయకులువాకపల్లి సూర్యప్రకాశ్ సదా అభినందనీయుడు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల జనసేనపార్టీ అధికార ప్రతినిధి శ్రీమతి తోలేటి శిరీష సమక్షంలో మల్లాం గ్రామం నుంచి మొదలుపెట్టిన సూర్యప్రకాశ్ మొదటగా దళితవాడలో మానసిక వ్యాధితో బాధపడుతు రోజు కూడా గడవని దీన స్థితిలో ఉన్న కాలదరి విజయ్ కుటుంబానికి ఒక నెలకు సరిపడే నిత్యవసర సరుకులను అందించిన తరువాత పవన్ కళ్యాణ్ అభిమానులైన అనేకమంది దళిత యువకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశం నందు యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ కులాలను కలిపే ఆలోచన విధానం ప్రధాన సిద్ధాంతం అయిన జనసేన పార్టీ మన అందరి పార్టీ అని, రెళ్ళి కులాన్ని స్వీకరించిన పవన్ కళ్యాణ్ విశ్వనరుడు అని, జనసేన పార్టీ మాత్రమే నిజమైన లౌకికవాదం కలిగిన పార్టీ అని ఇక్కడ అందరికీ సమానత్వం లభిస్తుంది అని చెప్పారు. నేటి పాలక పక్ష నియంతృత్వ పొకడతో ఎస్సి సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని మన న్యాయపరమైన హక్కులు సాధించుకోవాలి అంటే మీరందరూ జనసేన పార్టీలో యాక్టీవ్ రోల్ పోషించాలి అని మీకు ఏ విధమైన ఇబ్బందులు కలిగిన నేను అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులైన స్థానిక దళిత యువకులు కె.ఆమోష్, కె.కుమార్, డి.వరప్రసాద్, వై.సుధీర్, జి.కళ్యాణ్, ఎన్.నూరి, భి.నగేష్, అశోక్ లను కలవగా వీరితో పాటుగా పాటి రవి, కొప్పిరెడ్డి నాని, కందా బాల, ఎన్.సతీష్, ఆర్.చంద్రశేఖర్, ఎస్.అర్జున్, మరియు రూరల్ నాయకులు అడపా శివరామకృష్ణ, రామిశెట్టి సూరిబాబు, తమ్మనబోయిన సుదర్శన్, గంజి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చూడాలన్నదే మా ఆకాంక్ష

జనసేన పార్టీ మదనపల్లె ఇన్‌ఛార్జ్ గంగారపు స్వాతి రామదాస్ చౌదరి ఘనంగా పుట్టినరోజు వేడుకలు

శతఘ్ని న్యూస్: మదనపల్లె, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చూడాలన్నదే తమ ఆకాంక్ష అని జనసేన పార్టీ మదనపల్లె ఇన్‌ఛార్జ్ గంగారపు స్వాతి రామదాస్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం మదనపల్లె జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ గంగారపు స్వాతి జన్మదిన వేడుకలను జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు, శ్రేయోభిలాషులు, జనసేన పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ప్రదాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్, జనసేన పార్టీ చేనేత విభాగం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి అడపా సురేంద్ర, ఐటి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జగదీష్ నాయుని, గ్రానైట్ బాబు, గోపాలకృష్ణ, నాగవేణి, కుమార్, దేవేంద్ర, రాధికా, శర్వాణ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. జంగాల శివరామ్ రాయల్, అడపా సురేంద్ర, జగదీష్ నాయుని మాట్లాడుతూ రాబోయే పుట్టిన రోజు వేడుకలను ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రజల మధ్య ప్రజా ప్రతినిధిగా ఘనంగా పుట్టిన రోజు జరుపుకోవాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ అభ్యర్థిగా పోటికి ముసుపే 2010 సంవత్సరంలో పవనీజం కార్యాలయం ప్రారంభోత్సవానికి ఎంపిపి హోదాలో విచ్చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం 2014 లో పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించడం, 2019 లో జనసేన పార్టీ అభ్యర్థిగా మదనపల్లె నియోజకవర్గంలో పోటీకి దిగడం యాదృచ్ఛికంగా జరిగి పోయాయని అన్నారు. మదనపల్లె మండలం ఎంపిపిగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. 2014 ఎన్నికలలో జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నిక కావాలని ఆకాంక్షించారు. అనంతరం గంగారపు స్వాతి మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 29 మార్చి 2023

ప్రజలు సంతోషంగా ఉండాలంటే జనసేన అధికారంలోకి రావాలి: గురాన అయ్యలు

శతఘ్ని న్యూస్: విజయనగరం, ప్రజలు సంతోషంగా ఉండాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందని జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు అన్నారు. మంగళవారం గురాన అయ్యలు సమక్షంలో విజయనగరం పట్టణంలోని 1, 7, 12, 15, 18, 47 వార్డులకు చెందిన పలువురు యువకులు జనసేన పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు, దోపిడీ విధానాలపై పోరాటం చేయడానికే పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారన్నారు. జనసేనకు యువత అండగా నిలబడడం అభినందనీయమన్నారు. కొత్తగా పార్టీలో చేరినవారు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాటం చేయాలన్నారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పార్టీలో చేరినవారిలో వై.సురేష్, పి.వెంకటరావు, ఎస్.కె.మలానా, ఆర్. లోకేష్, ఆర్.అచ్యుత్, ఎన్.అనిల్ కుమార్, బాబు, ఎన్.వెంకటేష్, కె.హర్షవర్ధన్, హుస్సేన్, ఎన్.శేఖర్, కళ్యాణ్, జి.కిరణ్, టి.గోపి, కె.శ్రీకాంత్, సాయిదత్, జి.అరుణ్, రమేష్, జి.కుమార్, పి.సురేష్‌కుమార్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు ఎంటి రాజేష్, ఎం.పవన్‌కుమార్, అరవింద్‌కుమార్, వెంకటేష్, అయ్యప్ప, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్లను అభినందించి సత్కరించిన పార్వతి నాయుడు

శతఘ్ని న్యూస్: గుంటూరు జిల్లాలో జనసేన పార్టీ తరపున గెలిచిన కార్పొరేటర్లు 16వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి దాసరి లక్ష్మీ దుర్గ మరియు 47 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి యర్రంశెట్టి పద్మావతి కార్పొరేట్ ఎన్నికల్లో విజయం సాధించి 2 వసంతాలు పూర్తి చేసుకొని మూడవ వసంతంలో అడుగు పెట్టిన సందర్భంగా వారిని కలిసి అభినందించి సత్కరించిన మహిళా వింగ్ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీమతి బి.పార్వతి నాయుడు. ఈ సందర్భంగా పార్వతీ నాయుడు మాట్లాడుతూ ఇలాగే రానున్న రోజుల్లో కూడా జనసేన పార్టీని విజయబాటలో నడిపించాలని మహిళలందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పార్వతీ నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య, తన్నీరుదానారావు, డేగల ఉదయచంద్రరావు, కోన నాగార్జున, పద్మాకరావు, దాసరి వాసు, సంకటి హరి సుందరి, సామ్రాజ్యం, విజయ, పుష్ప, పద్మ మరియు జనసేన వీర మహిళలు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనంకోసం జనసేన 475వ రోజు

శతఘ్ని న్యూస్: జగ్గంపేట, జనంకోసం జనసేన 475వ రోజులో భాగంగా జనసేన పార్టీ ఎన్నికల గుర్తు అయిన గాజు గ్లాసుల పంపిణీ కార్యక్రమం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో జరిగింది. మంగళవారం జనంకోసం జనసేన కార్యక్రమంలో భాగంగా 700 గాజు గ్లాసులు పంచడం జరిగింది. నేటి వరకు నియోజకవర్గం మొత్తంగా 62200 గాజు గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జగ్గంపేట మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు లంకపల్లి భవాని, జగ్గంపేట మండల ఉపాధ్యక్షులు తోలాటి ఆదినారాయణ, జగ్గంపేట మండల ఉపాధ్యక్షులు వరుపుల వెంకటరాజు, కాట్రావులపల్లి నుండి గ్రామ అధ్యక్షులు శివుడు పాపారావు, గ్రామ ఉపాధ్యక్షులు సుంకర శ్రీనివాస్, చక్కపల్లి సతీష్, గంటా దుర్గాప్రసాద్, కందా సతీష్, కర్రి బాజ్జి, వానపల్లి అప్పన్న, ఆకుల గోవింద్, తాల్లపురెడ్డి వంశీ, అడబాల వీరబాబు, పుల్ల నారాయణ స్వామి, గుళ్ళంకల వీర్రాజు, కొత్త చక్రి, జగ్గంపేట నుండి లంకపల్లి అజయ్ (బన్ను), గోనేడ నుండి నల్లంశెట్టి చిట్టిబాబు, వల్లపుశెట్టి నాని, జానకి మంగరాజు లకు మరియు జనంకోసం జనసేన కార్యక్రమంలో భాగంగా కాట్రావులపల్లి గ్రామంలో ఎంతో ప్రేమానురాగాలతో ఆతిథ్యం అందించిన ఆకుల వెంకన్న బాబు కుటుంబ సభ్యులకు, గిడియాల సూరిబాబు కుటుంబ సభ్యులకు, కర్రి బాబ్జి కుటుంబ సభ్యులకు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

బహుజన ఐక్య రాజ్యాధికార సాధన సదస్సు

శతఘ్ని న్యూస్: కొవ్వూరు లిటరరీ క్లబ్ నందు జనసేన మరియు భీమ్ సైనిక్ సంయుక్త సారథ్యంలో జరిగిన బహుజన ఐక్య రాజ్యాధికార సాధన సదస్సుకి భారీ స్థాయిలో కొవ్వూరు నియోజకవర్గ నాయకులు మరియు యువత పాల్గొని 25 సంవత్సరాల భావితరాల వారికి భవిష్యత్తు చూపగల ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని ఇందుకు జనసేన పార్టీ మాత్రమే దళిత బహుజనులకు అభివృద్ధిని చూపగలదని సదస్సులో పిలుపునిచ్చి, తీర్మానం చేశారు. జనసేన చేస్తున్న కార్యక్రమం చూసి ఓర్వలేక స్థానిక సిట్టింగ్ ఎమ్మెల్యే మరియు హోంశాఖ మంత్రి తానేటి వనిత జనసేన కార్యకర్తలు వందలాది మందిని చూసి ఓర్వలేక కొవ్వూరు డిఎస్పి వర్మతో కార్యకర్తలను 30 మంది బెటాలియన్ తో, సీ.ఐ మరియు ముగ్గురు ఎస్సై లతో భయపెట్టి, కేసులు పెడతామని అధికార దుర్వినియోగం చేసి భయపెట్టి దౌర్జన్యం చేయగా, ఇందుకు మా హక్కులను కాలరాస్తే న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించగా, వెనక్కి తగ్గారు. ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు లోనకు కూడా వచ్చి సౌండ్ సిస్టంను లాక్కెళ్లి జనసేన పార్టీ కార్యక్రమానికి వీలైనంత అంతరాయం కలగజేశారు. పార్టీ కోసం, ప్రజాశ్రేయస్సు కోసం మా పవన్ కళ్యాణ్ గారు కోసం ప్రాణాలు కూడా లెక్క చెయ్యమని జన సైనికులు అందరూ న్యాయవాది తొర్లపాటి షీతల్ నాయకత్వములో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర లీగల్ సెల్ అడ్వైజర్ రామచంద్రరావు, నాయకులు కోటేచంద్రరావు, కొవ్వూరు మండల ప్రెసిడెంట్ సుంకర సత్తిబాబు, టౌన్ ప్రెసిడెంట్ దేహాల రాము, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు ఉత్తమ రైతు గ్రహీత పుప్పాల సత్యనారాయణ పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 29 మార్చి 2023



పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎంత దోచుకోబోతున్నారు?: గాదె

శతఘ్ని న్యూస్: గుంటూరు, పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించుట మరియు నిర్వాసితులకు ఈరోజు వరకు కూడా నష్టపరిహారం చెల్లించకుండా ఉండుటపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో 2 రోజుల నుంచి గుంటూరు కలెక్టరేట్ కార్యాలయం ముందు చేస్తున్నటువంటి నిరసన దీక్షలో మద్దతుగా జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ.. ఈ పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి ఎంతో అవసరమైన ప్రాజెక్ట్ అయినప్పటికీ ఇప్పటివరకు పరిపాలించిన రాజకీయ పార్టీలు రాజకీయాల కోసం ఈ ప్రాజెక్టును వాడుకుంటుంది. రాష్ట్రానికి, జనాలకి మంచి చేయాలనే ఆలోచన లేకపోవడం ఈ రాష్ట్రం చేసుకున్నటువంటి దౌర్భాగ్యంగా పేర్కొనడం జరిగింది. అలానే ప్రాజెక్టు ఎత్తు తగ్గించడంవలన ఈ ప్రాజెక్టు ఉపయోగం లేని ప్రాజెక్టుగా మారుతుందని. కేవలం 90 టీఎంసీలు మాత్రమే నిల్వ చేసుకునే అవకాశం ఉండటం వలన గ్రావిటీ మీద కాలువలకు నీటి సరఫరా జరిగే అవకాశం తగ్గిపోతుంది ప్రస్తుత అధికార పార్టీ గతంలో ఉన్నటువంటి పార్టీలు కేవలం ఈ ప్రాజెక్టుని రాజకీయ నాయకులకు అక్రమ సంపాదన దోచిపెట్టే ఒక ప్రాజెక్టులాగ వాడుకుంటున్నారు తప్ప రాష్ట్రం కోసం ప్రజల కోసం ఆలోచించట్లేదని పేర్కొనడం జరిగినది.. కొన్ని దశాబ్దాల కల అయినటువంటి ఈ ప్రాజెక్టుని కేవలం రాజకీయ నాయకుల స్వార్థం కోసం పూర్తి చేయకుండా ఆటంకాలు కల్పిస్తున్నారని అలానే భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు పూర్తి చేయుట కొరకు ఏ పార్టీ ముందుకొచ్చిన ఆ పార్టీతో కలిసి రాష్ట్రం కోసం ప్రజల కోసం జనసేన పార్టీ ముందు ఉంటదని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కడప మాణిక్యాలరావు, శిఖా బాలు, మధు లాల్, ముమ్మలనేని సతీష్, నెల్లూరి రాజేష్, తన్నీరు గంగరాజు పాల్గొన్నారు.

యావత్ గిరిజన జాతికి చీకటి దినంగా భావిస్తున్నాం: డా.వంపూరు గంగులయ్య

శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు బోయవాల్మీకి, బెంతోరియా కులాలను ఎస్టి జాబితాలో చేర్చాలని ఈ నెల 24వ తేదీన వైసీపీ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చెయ్యడం యావత్ గిరిజన జాతికి చీకటి దినంగా భావిస్తున్నాం. మొత్తం గిరిజనప్రాంతం నుండి 7 ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ స్థానం గెలిపించినందుకు కక్ష్య సాధింపు పద్ధతిలో గిరిజన వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్న విషయం అందరికి తెలిసిందే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు లేనప్పటికీ రాజ్యాంగబద్ధమైన హక్కులు సైతం కాలరాస్తూ 5వ షెడ్యూల్ అధికరణలకు విరుద్ధంగా పవర్ ప్రాజెక్ట్స్ ఒప్పందాలు చేసిన విషయం కూడా యావత్ గిరిజన జాతికి తెలిసిన విషయమే అయినా కూడా క్షమిస్తున్న గిరిజన జాతిపై గొడ్డలి వేటు వేసే పద్ధతిలో బోయవాల్మీకి, బెంతోరియా కులాలను ఎస్టి జాబితాలో చేర్చడానికి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు మౌనంగా కూచున్న 6గురు ఎస్టి ఎమ్మెల్యేలు, ఒక మంత్రి, ఒక ఎంపీ వీళ్ళు నిజంగా గిరిజనులా అనే అనుమానం గిరిజన ప్రజలకు ఏర్పడింది. పదవులు శాశ్వతం అనుకుంటూ జాతికి ద్రోహం చేసిన ఈ ఎమ్మెల్యేలు, మంత్రిని వైసీపీ ప్రభుత్వాన్ని గిరిజన ద్రోహులనకా ఇంకా ఏమని సంభోదించాలో అర్థం కావడంలేదు. కంచె చేను మెసే చందంగా గిరిజనులకు రక్షణ కవచంగా ఉండాల్సిన ఎస్టి కమిషన్ బిసి కులస్తులైన బోయవాల్మీకి, బెంతోరియా కులాలను ఎస్టి జాబితాలో చేర్చుటకు తీర్మానం చేశారంటే ఎస్టి కమిషన్ గిరిజన ద్రోహుల కమిషన్ అనాలా? లేకా కమీషన్ల కమిషన్ అనాలా? గిరిజన అస్తిత్వం నాశనం చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిషన్ అనాలో గిరిజన ప్రజలే నిర్ణయించాలి. దీనికి అసెంబ్లీలో సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రకటనే సాక్ష్యంగా చెప్పవచ్చు. ముఖ్యమంత్రి 6. పాయింట్ ఫార్ములా జోనింగ్ విధానం వలన గిరిజనులకు ఎటువంటి నష్టం జరగదని కేవలం గ్రూప్–1, గ్రూప్–2 ఉద్యోగాలకు మాత్రమే ఇబ్బంది ఉంటుందని ప్రకటన చెయ్యడం యావత్ గిరిజన జాతిని వంచన చేయడం కాదా? అని అడుగుతున్నాం. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మోసం చేయడం కాదా? అని ప్రశ్నిస్తున్నాం దశాబ్దాలు గడిచినప్పటికి నేటికి డోలిమోతల జీవితాలు గడుపుతున్న గిరిజన జీవన విధానంపై ఏ మాత్రం జాలి కూడా లేదా? అని ప్రశ్నిస్తున్నాం. అసెంబ్లీకి సమాన హోదా ఉన్నా (ట్రైబల్ అడ్వైసర్ కమిటి) టి.ఏ.సి. గిరిజన జాతికి సంబంధించిన రాజ్యాంగ పరమైన ఏ అంశం అయినా ఆమోదించకుండా అసెంబ్లీలో ప్రవేశ పెట్టకూడదు కానీ ఇది టి.ఏ.సి విధానాలకు విరుద్ధంగా జరిగిందని స్పష్టంగా తెలుస్తుంది. ఇక్కడ గిరిజన ప్రజలు ఒక విషయంపై లోతైన ఆలోచన చెయ్యాలి ఎస్టి ఎమ్మెల్యేలంతా రహస్య ఆమోదం చేసారా? లేదంటే ప్యాకెజిలకు అమ్ముడు పోయారా? అందుకే మౌనంగా ఉన్నారా? వైసీపీ గిరిజన ప్రజా ప్రతినిధులారా మీకు జాతి మీద అభిమానం గాని, పౌరుషం గాని లేదా? మీరు గిరిజనులు కారా? ఎందుకు మౌనంగా ఉన్నారు? పదవులు శాశ్వతం అనుకుంటున్నారా? పైన పేర్కొన్నట్టుగా స్వజాతిని భక్షించే గోముఖ వ్యాఘ్రాలుగా మిమ్మల్ని భావించాలా? మీరు గిరిజన జాతికి సమాధానం చెప్పాలి లేదా రాజీనామా చేసి మీ సచ్చీలత నిరూపించుకోవాలి తప్పదు మీరు గిరిజనులైతే గిరిజన సమాజ శ్రేయస్సు నిజంగానే కోరేవారైతే సమాధానం చెప్పి తీరాలి. కావున గిరిజన ప్రజల అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి అసెంబ్లీలో జరిగిన సమావేశంలో గల తీర్మానానికి విరుద్ధంగా అఖిలపక్షాలు వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల తేదీ 31.03.2023 శుక్రవారం జరగబోయే బంద్ లో యావత్ గిరిజన జాతి స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని ప్రభుత్వానికి తమ వ్యతిరేకత తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అదేవిధంగా గిరిజన మనోభావాలకు గౌరవిస్తూ మన జాతిని పరిరక్షించుకునేవిషయంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, మన్యం జిల్లా జనసేనపార్టీకి సంబంధించిన యావత్ గిరిజన నాయకులు బంద్ లో ప్రధాన భూమిక పోషించాలని విజ్ఞప్తి చేస్తున్నామని జనసేనపార్టీ అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ డా.వంపూరు గంగులయ్య అన్నారు.

చిరుపవన్ సేవాసమితి వాటర్ ట్యాంకర్ ద్వారా ఉచిత త్రాగునీరు

శతఘ్ని న్యూస్: రాజోలు, గొంది పంచాయితీ జనసేనపార్టీ 4వవార్డు మెంబర్ కొప్పాడి శ్రీనివాస్ డీజల్ మరియు డ్రైవర్ జీతం ధన సహాయంతో జనసేన పార్టీ చిరు పవన్ సేవాసమితి వాటర్ ట్యాంకర్ ద్వారా మంగళవారం గొంది రామాలయంవీధి మరియు ఏట్టిగట్టు దిగువ ప్రాంతాలలో త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీరు సరఫరా చేయడం జరిగిందని నామన నాగభూషణం తెలిపారు.

పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో అనాధాశ్రమంలో పంపిణీ

శతఘ్ని న్యూస్: జనగామ జిల్లా, పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో మానవ దృక్పథంతో బానాజీ పేట గ్రామానికి చెందిన గవ్వల శ్రీనివాస్ సిరివెన్నెల కుమారుడు శాన్విక్ పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా వర్ధన్ అనాధాశ్రమంలో 20 కిలోల బియ్యం పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తాను మాట్లాడుతూ ఇలా చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోని జోగు భాస్కర్, రంజిత్ సింగ్, ఇటుకల శంకర్, నాని, జోగు ఉదయ్ మను గుజ్జుల నలిన్, గవ్వల జంపయ్య గవ్వల బీరయ్య రోహిత్, మను తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 29 మార్చి 2023



సభాపతి, మంత్రి, ఎమ్మెల్యే పదవులు ప్రజా సమస్యల కోసం కాదా...?

శతఘ్ని న్యూస్: ఆమదాలవలస టు శ్రీకాకుళం రోడ్ల కొరకు మానవహారం చేస్తూ నిరసన తెలిపిన ఆమదాలవలస నియోకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు రహదారిపై రోజుకు కొన్ని వేల మంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు, అయినా ఒక పక్క ఆమదాలవలస నియోజవర్గంలో (సభాపతి) తమ్మినేని సీతారాం మరో వైపు శ్రీకాకుళంలో (క్యాబినెట్ రెవెన్యూ మంత్రి) ధర్మాన ప్రసాదరావు పజలు సమస్యలు పటించుకోకపోవడం దీనికి కారణం కూడా గుత్తేదారులు దగ్గర కమిషన్ ఆశిస్తున్నారు అని సమాచారం. ఇవి అన్ని పక్కన పెట్టి మీరు వెంటనే వారం రోజుల్లో రోడ్డులు పనులు మొదలు పెట్టకపోతే ప్రజలు అందరి తరుపున జనసేన పార్టీ నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి వెనుకాడనని అన్నారు. రోజూ 10 నుంచి 15 యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. అలాగే గర్భిణీ స్త్రీలు, ఉద్యోగులు, విద్యార్థులు కూడా ఇబ్బంది పడుతున్నారని తొందరగా పనులు మొదలు పెట్టాలని జనసేన పార్టీ నుంచి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు పైడి మురళి మోహన్, గణేష్, కోటేష్, ధనుంజేయ రావు, బాలకృష్ణ, యశ్వంత్, తవిటినాయుడు, రాధాకృష్ణ, శ్రీధర్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పవన్ సిఎం అవ్వాలి: వైసీపీ నాయకులు తూము రమణ

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట నియోజకవర్గం, అరట్లకోట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, గ్రామ ఉపసర్పంచ్ తూము రమణ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవ్వాలని ఆదివారం షిరిడీలో ఉన్న సాయిబాబా దర్శనం చేసుకున్నారు. పవన్ కళ్యాణ్ 2024లో ముఖ్యమంత్రి అవ్వాలని ప్లకార్డు ప్రదర్శించారు. తొందరలోనే తన వర్గంతో నియోజకవర్గ నాయకులు గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో పార్టీలో చేరబోతున్నట్టు తెలియజేసారు.

విద్యార్థులకు లెటర్ ప్యాడ్స్, పెన్స్, స్కేల్స్ పంపిణీ

శతఘ్ని న్యూస్: కదిరి, రామ్ చరణ్ పుట్టిన రోజు వారోత్సవాలలో భాగంగా కదిరి మండలం కొండమనాయిని పాళ్యం జడ్.పి.హెచ్ ప్రభుత్వ పాఠశాల నందు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు లెటర్ ప్యాడ్స్, పెన్స్, స్కేల్స్, కదిరి పట్టణంలో వృద్దులకు (యాచకులకు) చీరల పంపిణీ రాష్ట్ర రామ్ చరణ్ యువ శక్తి, రామ్ చరణ్ యువ ఫౌండేషన్ అధ్యక్షులు మనోహర్ ఆదర్యంలో పంపిణీ చెయ్యడం జరిగింది. పరీక్షలు రాస్తున్న విద్యార్థి, విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని ఉత్తమమైన ర్యాంకులు సాధించి చదువు నేర్పిన గురువులు, పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని స్కూల్ హెడ్ మాస్టర్, స్కూల్ స్టాఫ్, అధ్యక్షులు మనోహర్, లక్ష్మణ కుటాల ఆకాంక్షిస్తూ విద్యార్థుల అందరి తరపున మెగా తనయుడు మెగా పవర్ స్టార్ కొణిదెల రామ్ చరణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగా సీనియర్ అభిమానులు మనోహర్ , సుధాకర్ మరియు మన టీమ్ సభ్యులు హరీష్ వాల్మీకి, రాజేంద్ర, హరిబాబు, ఆకుల హరి ప్రసాద్, మల్లెల శరత్, నాగరాజు, గొందిపల్లి రవి కుమార్, సోమశేఖర్, నవీన్ భక్కసం, కుంటిమద్ది సోమశేఖర్, కార్తిక్, హరీష్ వాల్మీకి, నందిశెట్టి బాబు తదితర మెగా అభిమానులు పాల్గొన్నారు.

31న తలపెట్టిన 24గంటల మన్యం బంద్ కు అందరూ సహకరించాలి

శతఘ్ని న్యూస్: మన్యం జిల్లా, 24న తేదీన శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం బోయ వాల్మీకిలను, బెంతు ఒరియా లను ఎస్టి జాబితాలో కలుపు తీర్మానం చేసింది. ఆ తీర్మానం వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన ప్రాంతాల్లో మన్యం బంద్ కు జనసేన సిపిఎం జేఏసీ నాయకులు అందరు పిలుపునిచ్చారు. కావున ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డ పాల్గొని బందుని సంపూర్ణంగా విజయవంతం చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఆదివాసి సంఘాలు, మహిళా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపై చేస్తున్న బంద్ కు స్థానిక వ్యాపారస్తులు, దుకాణాలు, హోటల్స్, లాడ్జీలు, అన్ని రకాల వ్యాపార సంస్థలు బంద్ కు సహకరించవలసిందిగా కోరుతున్నాం. టూరిస్టులు ఇబ్బందులు పడకుండా ముందురోజు అనగా 30 తేదీన మన్యం విడిచిపెట్టి వెళ్లి పోవాలని, 31 నా ఎవరు రాకుండా రిసార్ట్స్, లాడ్జీల యాజమాన్యాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి, శాంతి యుతంగా జరుగుతున్న బంద్ కు ప్రతి ఒక్కరు సహకరించాలని, మన్యం బంద్ జరుగుతున్న ప్రాంతంలో ఆర్టీసీ బస్‌లు కూడా తిరగకుండా డిపో మేనేజర్ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నా, ఆదివాసీగా పుట్టిన ఉద్యోగులు అందరూ తప్పకుండా సెలవు పెట్టుకుని ఆరోజు బంద్ కు రావాలని, రానివారు ఆదివాసి ద్రోహులుగా మిగిలి పోతారని తెలియజేస్తున్నాం. విద్యార్థులు, నాయకులు, మేధావులు, రైతులు, అందరు తప్పకుండా సహకరించాలని కోరుతున్నాముని జనసేన నాయకులు మురళి, నవీన్ కుమార్, ప్రవీణ్ కుమార్, మంగళ రమేష్, వీర మహిళ రత్నప్రియా ఈశ్వర్ తెలియజేసారు.

బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి: విడివాడ

శతఘ్ని న్యూస్: తణుకు నియోజకవర్గం, తణుకు మండలం, ముద్దాపురం గ్రామంలో గవర్నమెంట్ స్కూల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అతి దారుణంగా ధ్వంసం చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పాడుచేయడం అనేది చాలా బాధాకరమని, దీనికి బాధ్యులైన వారిని ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని, ఇటువంటి విషయాలు భవిష్యత్తులో జరగకుండా దోషులను కఠినంగా శిక్షించాలని విడివాడ రామచంద్రరావు జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 29 మార్చి 2023



మన్నా చర్చి సువార్త స్వస్థత సభలో పాల్గొన్న రెడ్డి అప్పలనాయుడు

శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గంలోని 26 వ డివిజన్ మాలపల్లిలో శనివారపు పేట మన్నా చర్చి వారు నిర్వహించిన సువార్త స్వస్థత సభలో జీసస్ క్రీస్తు ఫాలోవర్స్ పాస్టర్లు దైవజనులు శ్యామ్ సుందర్, విజయానందం, అబ్రహం, మోజేష్ మరియు సంఘస్తుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ గతం నుండి మాకు ఉన్న సాన్నిహిత్యంతో ఈ కూడికలలో పిలిచిన దైవజనులు సంఘస్తులు మరియు ఇక్కడ ఉన్న పెద్దలు అందరికీ వందనాలు తెలియజేస్తున్నాము. ఎంతోమంది దీనుల కోసం కష్టాల్లో ఉన్నటువంటి ప్రజల కోసం, ప్రాంతం కోసం, నాయకత్వం కోసం, అధికారం కోసం నిరంతరం ఈ యొక్క ఆరాధనలో గుర్తు చేసుకుంటూ అనేకుల యొక్క బాధలు విముక్తి అయ్యేవిధంగా దైవజనులు చేస్తున్నటువంటి ఈ ఆరాధన ప్రార్థన ద్వారా ప్రియమైన యేసు క్రీస్తు వారి ఆశీర్వాదం మనందరిపై ఉండాలని, మంచి పరిపాలన, మంచి ఆలోచన, అవగాహన హృదయం కలిగినటువంటి వ్యక్తులు ముందుకు రావాలని, మంచి సమాజం నిర్మాణం కావాలని, ఉదయం మధ్యాహ్నం సాయంత్రం వీరు చేస్తున్న ఈ కూడికలు ఆరాధనలో గుర్తు చేసుకుని అనేకులకు మంచి సందేశాన్ని సువార్తను అందించి వారి జీవితాలలో వెలుగులు నింపుతున్నటువంటి దైవజనులకు ప్రభువులకు అందరికీ వందనాలు తెలియజేస్తున్నామని అన్నారు. అనంతరం దైవజనులు సంఘస్తులు మతపెద్దలు రెడ్డి అప్పల నాయుడుని ఘనంగా సత్కరించి ఆయన ఉన్నతి కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎట్రించి ధర్మేంద్ర, జనసేన రవి, కొనికి మహేష్, సుందరనీడి శివశంకర్, తోట దుర్గా ప్రసాద్, వాసా సాయి తదితరులు పాల్గొన్నారు.

వాపును చూసి బలుపు అనుకుంటున్న టీడీపీకి ప్రజలే బుద్ధి చెబుతారు: రేగిడి

శతఘ్ని న్యూస్: విజయనగరం, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున అభ్యర్థిని పెట్టకపోవడంతో టీడీపీ గెలిచిందని టిడిపి నాయకులు గంట శ్రీనివాసరావు చెప్పడం జరిగింది. అలాంటప్పుడు కునా రవికుమార్ ఏ విధంగా జనసేన పార్టీని తక్కువ చేసి మాట్లాడుతారు..? ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం. మీరు మాకు సీట్లు ఇవ్వడం ఏంటి? మేమే మీకు సీట్లు ఇస్తాం 20, 30 ఈసారి ఖచ్చితంగా జనసేన పార్టీ 2024 అధికారంలోకి వస్తుంది పవన్ కళ్యాణ్ ని సీఎంగా చేయాలనే ధ్యేయంగా జనసేన పార్టీ కార్యకర్తలు, మహిళలు పనిచేస్తా ఉన్నారు టిడిపితో మాకు పొత్తు అవసరం లేదు, మీరాడే మైండ్ గేమ్ పవన్ కళ్యాణ్ కి మొత్తం తెలుసు. ఒక్కసారి వారాహితో రోడ్డు మీదకు వస్తే ఎవరి బలము ఏంటో తెలుస్తుంది ఆరు శాతం నుండి 30% కి పెరిగిన జనసేన పార్టీ బలం మాకు ఎవరి దయ దక్షిణాల అవసరం లేదు టిడిపితో పొత్తు కేవలం ఒక ఆప్షన్ మాత్రమే, టిడిపి అవసరం మాకు లేదు మా అవసరం టిడిపికి మాత్రం ఉంది. అది గ్రహించుకోవాలి. ఇంకోసారి ఇటువంటి తప్పుడు మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని జనసేన పార్టీ విజయనగరం జిల్లా ప్రచార కార్యదర్శి రేగడి లక్ష్మణరావు అన్నారు.



శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 29 మార్చి 2023



పార్టీకి అండగా మన వంతు బాధ్యతగా విరాళాలు అందించే కార్యక్రమమే

నా సేన కోసం... నా వంతు

ప్రజలకు అండగా ఉండే జనసేన కోసం

ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ బ్యాంక్ ఖాతాకు అనుసంధానం అయిన

PhonePe paytm Google Pay UPI UNIFIED PAYMENTS INTERFACE

7288040505 (or) 7288040505@upi

ప్రక్రియ ద్వారా చాలా సులభంగా
రూ.10 నుండి పార్టీకి విరాళంగా అందించవచ్చు.

NOTE: Please furnish the details of the Donor
(PAN, Address) for tax exemption (U/s 80 GGC and 80 GGB)
to the mail Id: onlinedonations@janasenaparty.org

VOTE FOR GLASS /JANASENAPARTY

DOWNLOAD JANASENA ASTHRA
GET IT ON Google Play Download on the App Store

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 29 మార్చి 2023



DOWNLOAD

JANASENA ASTHRA

(For Kriya Members)



JANASENA

GET IT ON Google Play

Download on the App Store

Regards Janasena Party IT Department

/JSPShatagniTeam